జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 8 | జులై | 2026 • పేజీలు : 8

# రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ సివి.ఆనంద్

- వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు హెల్మెంట్ల పంపిణీ
- కమ్యూనిటీ పోలిసింగ్ సీసీ కెమెరాలను వర్చువల్ గా ప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ప్రజలలో, విద్యార్థులు, వాహనదారులలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 'రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని' తెలంగాణ

మిగతా 2 లో...



# ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలి
- వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందించాలి
- ఇంటర్మీడియట్ కళాశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- ఇంటర్మీడియేట్ విద్య, మౌళిక వసతుల అభివృద్ధిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలోని ప్రతి ఇంటర్మీడియట్ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్,ఇంటర్మీడియట్ విద్యాశాఖ పనితీరు, విద్యా ఫలితాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణ, వచ్చే విద్యా సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కొనసాగుతున్న సివిల్ పనుల పురోగతి, ప్రైవేట్ జూనియర్ కళాశాలల అనుమతులపై సమీక్షించగా, మెరుగుదల పరీక్షల అనంతరం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 72 శాతం,ద్వితీయ సంవత్సరంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించి

మిగతా 2 లో...

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నగరంలో 58వ డివిజన్ బిసి కాలనీలో ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రెయిన్ల పనులకు మంగళవారం రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, నగరంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నగరంలో ప్రజలకు మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువాళ్ళా దుర్గాప్రసాద్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు, అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా మెటిరియల్ షెడ్లోకి...! ట్రాక్టర్ బయటకు...

- కోనాయిగూడెం పంచాయతీ దుస్థితి



**నేలకొండపల్లి, జూలై 7 ప్రజా జ్యోతి:** లక్షలు వెచ్చించి...కొనుగోలు చేసిన క్రీడా మెటిరియల్ మైదానం నుంచి తొలిగించి... పంచాయతీ కార్యాలయం లో నిర్లక్ష్యంగా పడేశారు... వానకు తడిసి...ఎండకు ఎండుతున్న మెటిరియల్ ను 'ట్రాక్టర్ షెడ్ లోకి మార్చారు. ట్రాక్టర్ ను బయట పెట్టటంలో వానలకు తడిచి..ఎండకు ఎండుతుంది.... ఇది కోనాయిగూడెం పంచాయతీ పాలకవర్గం దుస్థితి.... ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం పంచాయతీ నిర్లక్ష్యం కు లక్షల విలువైన వస్తువులు తుప్పు పడుతున్నాయి. తెలంగాణ క్రీడా ప్రాంగణం కోసం గత పాలకవర్గం

మిగతా 2 లో...

# సామాజిక సేవకు రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా బచ్చలకూరి నాగరాజు సత్కారం

- గ్రామంలో సీసీ కెమెరాలు, సేవలకు గుర్తింపు..
- ఖమ్మం కమిషనరేట్‌లో మెమెంటో ప్రదానం



**నేలకొండపల్లి, జూలై 7 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండలం కోనాయిగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకుడు బచ్చల కూరి నాగరాజు మంగళవారం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ మెమెంటోతో సత్కరించారు. గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు గుర్తింపుగా ఈ సన్మానం నిర్వహించారు. కోనాయిగూడెం గ్రామంలో సీసీ కెమెరాల

మిగతా 2 లో...

# ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ కు సంబంధిత అధికారులు వివరించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఉత్తీర్ణత సాధించని విద్యార్థులపై సమగ్ర విశ్లేషణ చేపట్టి, కారణాలను గుర్తించాలని, ముఖ్యంగా ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉంటున్నారో గుర్తించి ఆ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో అధ్యాపకుల కొరత లేదని, అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించి వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ను తప్పనిసరిగా అమలు చేయాలని, తరచూ గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని ఆదేశించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కాకపోతే మంచి ఫలితాలు ఆశించలేమని అన్నారు .నవంబర్ నాటికి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రతి విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నాడో విశ్లేషించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. సిలబస్, పరీక్షా విధానంలో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకుని బోధన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులపై జూనియర్ లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధతో ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులకు రూ. 2.96కోట్లు మంజూరయ్యాయని, అందులో రూ. 2.26కోట్లు కళాశాలల ఖాతాలకు విడుదల కాగా ఇప్పటివరకు రూ.1.59 కోట్లు వినియోగించినట్లు తెలిపారు.పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ రికార్డులు, వినియోగ ధృవీకరణ పత్రాలు సకాలంలో సమర్పిస్తే మిగిలిన నిధులు విడుదలవుతాయని చెప్పారు.నిర్మాణ పనులను సామర్థ్యం కలిగిన కాంట్రాక్టర్లకే అప్పగించాలని, అనవసర జాప్యాలకు అవకాశం ఇవ్వవద్దని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన కళాశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, పనులు ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.అనుబంధ గుర్తింపు, అవసరమైన అనుమతులు లేకుండా ఏ ప్రైవేట్ జూనియర్ కళాశాల కూడా నిర్వహించ రాదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ ఆటలాడేందుకు అవకాశం ఇవ్వబోమన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి, లోపాలను సరిదిద్దుకునేందుకు ఒక నెల గడువు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి కళాశాలలో శాశ్వత ప్రయోగశాలలు, అవసరమైన మౌళిక సదుపాయాలు తప్పని సరిగా ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవిబాబు, ఇంజినీరింగ్ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మెటీరియల్ షెడ్లోకి...! ట్రాక్టర్ బయటకు....



(మొదటి పేజీ తరువాయి...)

ఓ రైతు పొలం ను అద్దె కు తీసుకుని ఏర్పాటు చేశారు.నూతనంగా వచ్చిన పాలకవర్గం క్రీడా ప్రాంగణం పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించారు. మెటిరియల్ ను పంచాయతీ కార్యాలయంలో పక్కన పడేశారు. అవి వానలకు తడిసి తుప్పుపడుతుండటంతో గ్రామస్తులు ఫిర్యాదు మేరకు అధికారులు చర్యలతో మెటిరియల్ ను పంచాయతీ కార్యాలయం లో షెడ్ లో పడేశారు. దీంతో క్రీడా మెటిరియల్ నిర్లక్ష్యం కు గురైతున్నాయి. ఇక ట్రాక్టర్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెడ్ లో మెటిరియల్ ను ఉంచి... ట్రాక్టర్ ను బయట ఉంచుతున్నారు. దీని వలన వర్షాలకు ట్రాక్టర్ తడుస్తూ.... ఎండకు ఎండుతుంది. లక్షల రూపాయాల విలువైన క్రీడా మెటిరియల్ పక్కన పడేయటంతో క్రీడాకారులు భగ్గుమంటున్నారు. గ్రామీణ యువత క్రీడాకారులు పొలాలలో మైదానం ఏర్పాటు చేసుకుని ఆడుకోవాల్సిన దుస్థితి "నెలకొంది. కనీసం స్థలం ను అద్దెకు తీసుకుని మైదానం ను ఏర్పాటు చేసి... పరికరాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని క్రీడాకారులు పేర్కొంటున్నారు. క్రీడా మైదానం విషయంలో పాలకవర్గం తమకెందుకులే అన్నట్లు గా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. కోనాయిగూడెం పంచాయతీ నిర్లక్ష్యం వలన లక్షలు వెచ్చించి... కొనుగోలు చేసిన పరికరాలు నిరుపయోగంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై స్థానికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ సివి.ఆనంద్






(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్ర డీజీపీ సివి. ఆనంద్ ప్రారంభించారు. వీటి ద్వారా ప్రాక్టికల్ డెమోలు, సైన్ బోర్డుల గుర్తింపు తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరిస్తూ.పలువురు వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో పోలీసుల భాగస్వామ్యం ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా నేలకొండపల్లి మండల ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న 253 సిసి కెమెరాలను పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి వర్చువల్ గా డీజీపీ ప్రారభించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన ప్రజలను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డీసీపీలు,ఏసీపీలు పాల్గొన్నారు.

## రైతు భరోసా వానాకాలం 2026 కు గాను 8 ఎకరాల వరకు నియోజకవర్గాల వారీగా జమ అయిన రైతు భరోసా

**వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం రైతు భరోసా వానాకాలం 2026,8 ఎకరాలకు గాను నియోజకవర్గాల వారిగా జమాయిన రైతు భరోసా 18174మంది రైతులకు గాను 20.87 కోట్లు, సత్తుపల్లి 83791మంది రైతులకు గాను 91.47కోట్లు,పాలేరు 78193 మంది రైతులకు గాను 80.36 కోట్లు, మధిర 87,964 మంది రైతులకు గాను 95.25 కోట్లు,వైరా 64430 మంది రైతులకు గాను 78.37కోట్లు, ఇల్లందు 1191 మంది రైతులకు గాను 0.97కోట్లు మొత్తం ఖమ్మం జిల్లాలో 3,33,743 మంది రైతులకు గాను 367.29కోట్లు జమ చేయడం జరిగిందన్నారు.

## పోలీస్ స్టేషన్ లు ఆధునీకీకరణ చేసేందుకు ప్రణాళికలు

**ఇరు రాష్ట్రాల పోలీసుల మధ్య సత్సంబంధాలు కలిగి ఉండాలి.**

**మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్రెడ్డి.**



**నేలకొండపల్లి, జులై 7 ప్రజా జ్యోతి:** త్వరలో పోలీసే స్టేషన్ లను ఆధునీకీరణ కు ప్రణాళికలు చేస్తామని మల్టీజోన్ –1 ఐజీ చంద్రశేఖర్రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను మంగళవారం తనిఖీ చేశారు. అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ ఆవరణ అంతా కలియతిరిగారు. సీసీ కెమెరాల పనితీరు ను పరిశీలించారు. రిస్పెషన్ వద్ద కు వెళ్లి సేవలు గురించి ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పలు రికార్డులను పరిశీలించారు. అధికారులుకు, సిబ్బంది కి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గతంలో పోలీస్ స్టేషన్ లను రూ.5 లక్షల పోలీస్ స్టేషన్ గా పిలిచే వారని అన్నారు. త్వరలోనే ప్రతీ పోలీస్ స్టేషన్ లకు నిధులు కేటాయించి ఆధునీకీకరణ చేపట్టే ప్రణాళికల చేస్తామని అన్నారు. అదే విధంగా పక్క రాష్ట్రాలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని అన్నారు. కేసులు, ప్రమాదాలు ఇతరత్రా సమాచారం కోసం రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరం అన్నారు. రాష్ట్రాల మధ్య కేసుల పరంగా ఒకరికి ఒకరు సహకరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా బచ్చలకూరి నాగరాజు సత్కారం

(మొదటి పేజీ తరువాయి...)

ఏర్పాటుకు చేయడంతో పాటు , పలు సామాజిక సేవ కార్యక్రమాలు కల్పించిన సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం చేసినట్లు బచ్చలకూరి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీసు శాఖ పిలుపునకు స్పందించి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో ముందుండి సేవలందించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హనుమ తండాలో వైభవంగా శీతల పండగ

**సీత్లా భవానికి ప్రత్యేక పూజలో పాల్గొన్న చైర్మన్ మోహన్ నాయక్**



**కల్లూరు, జూలై 07: ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ స్వగ్రామం హనుమ తండా లో శీతల పండగ ఘనంగా భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. లంబాడీ (బంజారా) సంస్కృతిలో శీతల పండుగకు విశిష్ట స్థానం ఉంది వర్షాకాలం ప్రారంభంలో గ్రామ ప్రజలు పశువులు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ఇలవేల్పు దేవత సీత్లా భవానీ మాతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేయటం ఈ పండుగ ప్రత్యేకత ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు మహిళలు యువత పాల్గొని శీతల పండగ ప్రత్యేక పూజలతో గ్రామ సుభిక్షం ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్, అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు తప్పనిసరిగా అందించాలి

- **జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం ఖమ్మం నగరంలోని బాలాజీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా దినోత్సవ సమావేశానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ నెల అంశమైన పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు అందించడం, అలాగే ఆరు నెలల వయస్సు పూర్తయ్యే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం" గురించి ఆశా కార్యకర్తలకు వివరించారు.నవజాత శిశువుకు తల్లి ముర్రుపాలు మొదటి టీకా వంటివని, అవి శిశువుకు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యవంతంగా ఎదుగుతాడని, వివిధ వ్యాధుల బారిన పడకుండా రక్షణ కలుగుతుందని చెప్పారు.ప్రతి ఆశా కార్యకర్త తమ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు,కుటుంబ సభ్యులకు ఈ విషయంపై విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రతి శిశువుకు ఈ సేవలు అందేలా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి చిన్నారికి నులిపురుగుల నివారణ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహిస్తూ దోమల నివారణ చర్యలను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు.అదేవిధంగా ప్రతి గర్భిణీని గర్భధారణ మొదటి మూడు నెలలలోపే వంద శాతం నమోదు చేయాలని, గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య సేవలను సకాలంలో అందించాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో అసంక్రమిత వ్యాధుల గుర్తింపునకు చేపడుతున్న ఎన్‌సీడీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ,అర్హులైన ప్రతి వ్యక్తికి పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సునంద , సెకండ్ ఏ ఎన్ ఎం శ్రావణి మరియు ఆశలు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలను తలపించిన గురుకుల పాఠశాల

- **ఎన్నికలు వివిధ పదవులకు బరిలో నిలిచిన 56 మంది విద్యార్థులు**



**నేలకొండపల్లి, జూలై 7 ప్రజా జ్యోతి :** పంచాయతీ ఎన్నికల తరహా లోనే సాంఘిక గురుకుల బాలికల పాఠశాల ఫ్యానల్ ఎన్నికలు నిర్వహించారు. నేలకొండపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కాలేజీలో మొత్తం 600 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాల కమిటి కి ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల కమిటి అధ్యక్షురాలు, స్పోర్ట్స్ కమిటి అధ్యక్షురాలు, కల్చరల్ కమిటి అధ్యక్షురాలు, స్కూల్ ఫీపుల్ కమిటి అధ్యక్షురాలు తదితర కమిటి లకు ఎన్నికలు నిర్వహించారు. కాగా శనివారం నామినేషన్ లు నిర్వమించగా... మొత్తం 56 మంది వివిధ పదవులకు నామినేషన్ల స్వీకరించారు. ఆది, సోమ వారాలలో అభ్యర్థులు పంచాయతీ తరహా లోనే ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఓటింగ్ ను నిర్వహించారు. ఏ ఎన్నికల అధికారిగా ఉన్న ప్రిన్సిపాల్ శ్రీలత ఆధ్వర్యంలో ఓటింగ్ నిర్వహించారు. ప్రిసిండింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసిడింగ్ అధికారులు, మొత్తం పొలింగ్ సిబ్బంది ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఓటింగ్ సమయంలో పోటీ లో ఉన్న అభ్యర్థులు పంచాయతీ తరహాలోనే ఓట్లు అభ్యర్ధించటం విశేషంగా ఆకట్టుకుంది. ఓటర్ల గా ఉన్న విద్యార్థులు తమ ఓటు హక్కు ను బ్యాలెట్ బాక్స్ లో వేశారు. వారి చేతికి ఇంకు ను కూడ వ్రాశారు. మొత్తం మీద విద్యార్థులతంతా ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల ఫలితాల ను బుధవారం వెల్లడించనున్నట్లు ఎన్నికల అధికారి శ్రీలత తెలిపారు. దీంతో బరిలో ఉన్న అభ్యర్థులలో ఫలితాల కోసం టెన్షన్గా ఎదురుచూస్తున్నారు.



## నీటి కుంటల నిర్మాణంతో వర్షపు నీటిని ఒడిసిపట్టండి

- **రైతులకు వ్యవసాయ శాఖ సూచన.**




**నేలకొండపల్లి, జులై 7 ప్రజా జ్యోతి :** వ్యవసాయ సమయంలో నీటి కొరతను అధిగమించి వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఫారం ప్లాంట్లు (నీటి కుంటలు ) నిర్మించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం రాధ సూచించారు. ఫారం పాండ్లు (నీటి గుంటలు )తో వర్షపు నీటిని నిలువ చేసుకొని నీటి ప్రతికూల సమయంలో పంటకు రక్షణగా నిలువ చేసిన నీటిని ఉపయోగించవచ్చునని సూచించారు. రైతు నష్టం తగ్గించడంతోపాటు అధిక దిగుబడులు మెరుగు పడతాయని తెలిపారు. నీటి గుంటల నిర్మాణం చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు చేపల పెంపకం వాటి అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలకు ఉపయోగపడతాయని సూచించారు. **నీటి కుంటల నిర్మాణాలు:** 1) 15×15×3 మీ 2) 20×20×3 మీ 3) 25×24×3 మీ కొలతలతో పూర్తి రాయితీతో నిర్మించుకోవచ్చు అని వివరించారు. ఉపాధి హామీ కార్డ్ కలిగి 1 ఎకరం నుండి 5 ఎకరాల లోపు ఉన్నరైతులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఫారం పాండ్ (నీటిగుంట ) నిర్మించుకోవడానికి ఆసక్తి కలిగిన రైతులు తమ గ్రామ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ.ఈ.ఓ ), మండల వ్యవసాయ అధికారి సంప్రదించి వివరాలు తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మారుమూల గ్రామాలలో అభివృద్ధి

- **పరుగులు మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు**



**నేలకొండపల్లి, జులై 7 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మారుమూల గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని. కొత్తకొత్తూరు లో నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల కు మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గత పదేళ్లలో అభివృద్ధి ని బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పడేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత నే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో పాలేరు నియోజకవర్గం లో పనులు శర వేగంగా సాగుతున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తారన్నారు. గుడిసె లేని గ్రామాలను తయారు చేయటమే మంత్రి శ్రీనివాసరెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతీ రహదారి కి బీటీ, సీసీ లు వేయటమే ప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, టీజెఏస్ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బీజెపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్, కాంగ్రెస్ నాయకులు చూళోత్ అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగారం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కావేటి అప్పారావు

- **ఎమ్మెల్యే,మధుబాబుకు కృతజ్ఞతలు తెలిపిన కావేటి**



**సత్తుపల్లి జూలై07(ప్రజా జ్యోతి )**మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కావేటి అప్పారావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, గంగారం విధేయుడు అందరి ఆరాధ్య దైవం దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు ) కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి సోమవారం రాత్రి అధ్యక్ష పదవిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కావేటి అప్పారావు మాట్లాడుతూ నన్ను నమ్మి ఇంత ఉన్నతి పదవి ఇచ్చినందుకు,ఎమ్మెల్యేకు మధుబాబుకు,సుబ్బారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, మీ అందరి మాట,తూచా తప్పకుండా గ్రామంలోని అందర్నీ ఏకతాటిపై నడిపిస్తూ,అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా, ప్రతి ఒక్కరి సలహా తీసుకొని, ముందుకు వెళ్తానని అన్నారు. గతంలో 2006లో వార్డు మెంబర్ గా,రజక సంఘం డైరెక్టర్ గా,ప్రస్తుతం పంచాయతీలో వార్డు మెంబర్గా గెలుపొంది ఉన్నానని, దివ్యాంగులకు మతిస్థిమితం లేని వారికి సేవలు చేసి ఉన్నానని,దాసరి వెంకట్రామిరెడ్డి(చిట్టి నాయన ) ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీని ముందడుగులోకి నడిపిస్తానని తెలియజేశారు.

## ఫారం పాండ్ల నిర్మాణంతో వర్షపు నీటిని ఒడిసిపట్టండి.. ఏ.వో



**సత్తుపల్లి జూలై07(ప్రజా జ్యోతి )**వ్యవసాయంలో నీటి కొరతను అధిగమించి, వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి, రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఫారం పాండ్లు (నీటి కుంటలు ) నిర్మించుకోవాలని వ్యవసాయ శాఖ సూచిస్తోంది.ఫారం పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో పంటలకు రక్షక నీటి పారుదల అందించవచ్చు. దీనివల్ల పంట దిగుబడులు మెరుగుపడటంతో పాటు ఎండకాలంలో పంట నష్టాన్ని తగ్గించవచ్చు. అలాగే భూగర్భ జలాల మట్టం పెరగడానికి, చేపల పెంపకం వంటి అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలకు కూడా ఫారం పాండ్లు ఉపయోగపడతాయి.ఈ ఫారం పాండ్ (నీటి కుంటలు) వివిధ రకాల పరిమాణలలో 15×15×3 మీ, 20×20×3 మీ,25×25×3 మీ ఈ నీటి కుంటలు పూర్తి రాయితీ తో నిర్మించుకోవచ్చు. ఊపాధి హామీ జాబ్ కార్డ్ ఉన్న రైతులు, 1 ఎకరం నుండి 5 ఎకరములు ఉన్న రైతులు మాత్రమే ఈ పథకానికి అర్హులు. ఫారం పాండ్ నిర్మించుకోవడానికి ఆసక్తి గల రైతులు తమ గ్రామ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి,అవసరమైన వివరాలు తెలుసుకుని దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలియజేశారు.

## హనుమ తండాలో వైభవంగా శీతల పండగ

- **సీత్లా భవానీకి ప్రత్యేక పూజలో పాల్గొన్న చైర్మన్ మోహన్ నాయక్**



**కల్లూరు, జూలై 07** ప్రజా జ్యోతి కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ స్వగ్రామం హనుమ తండా లో శీతల పండగ ఘనంగా భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. లంబాడీ (బంజారా ) సంస్కృతిలో శీతల పండుగకు విశిష్ట స్థానం ఉంది వర్షాకాలం ప్రారంభంలో గ్రామ ప్రజలు పశువులు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ఇలవేల్పు దేవత సీత్లా భవానీ మాతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేయటం ఈ పండుగ ప్రత్యేకత ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు మహిళలు యువత పాల్గొని శీతల పండగ ప్రత్యేక పూజలతో గ్రామ సుభిక్షం ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్, అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బనిగండ్లపాడు బీసీ కాలనీ పాఠశాల ఎక్సల్ కంప్యూటర్ విద్యకు ఎంపిక



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** ఎక్సెల్ ప్రోగ్రాంలో భాగంగా కంప్యూటర్ విద్యకు మండలంలో ఎంపిక కాబడిన ఏకైక బనిగండ్లపాడు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల అయినందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి, సహసర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, హర్షం వ్యక్తం చేశా రు.ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి మాట్లాడు తూ మండలంలోని అన్ని పాఠశాలల కంటే మా పాఠశాలలో 80మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. ఎక్సెల్ ప్రోగ్రాంలో భాగంగా మా పాఠశాలకు మూ డు కంప్యూటర్లు వచ్చాయని, కంప్యూటర్ క్లాసులు కూడా స్టార్ట్ అవుతాయని విద్యార్థి లేక తల్లి దండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నప్ప,సాంబయ్య, స్వాతి, లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



**బోనకల్, జులై 7(ప్రజా జ్యోతి):** సీఎం డిప్యూటీ సీఎం సార్ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోత్ నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని, ఆశా వర్కర్లకు ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీని పరిష్కరించాలని, ఆశా వర్కర్లకు 18 వేల రూపాయలు ఫిక్స్ దు వేతనం ఇవ్వాలని, ప్రతి నెల ఒకటవ తేదీన పారితోషికాలు చెల్లించాలని, ఆశ వర్కర్లకు 50 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆశా వర్కర్లు సరైన సమయానికి పారితోషకాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారనీ, ఈఎంఐలు కట్టలేక ఆశా వర్కర్లు అల్లాడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మదిర డివిజన్ కార్యదర్శి రామన సరోజినీ, ఆశా వర్కర్లు మరీదు లీలా కుమారి, గద్దె తులసి, గంగుల విజయలక్ష్మి, కొంగర వెంకటరమణ , కుక్కల నారాయణ, విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన అధ్యక్ష, కార్యదర్శులు

- కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రాఘవరావు
- ఉపాధ్యక్షుడిగా బోయినపల్లి సందీప్ కుమార్





**సత్తుపల్లి జూలై 07 (ప్రజా జ్యోతి)** బుగ్గపాడు కాంగ్రెస్ గ్రామ కమిటీకి గ్రామపంచాయతీ అధ్యక్షుడిగా పరసా రాఘవరావు, ఉపాధ్యక్షుడిగా బోయినపల్లి సందీప్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల,వారు ఇరువురు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి,ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు బుగ్గపాడు గ్రామంలో అర్హులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అందించే సంక్షేమ పథకాలను అందిస్తామని, కింది స్థాయి వరకు కాంగ్రెస్ పరిపాలన, రాష్ట్రం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే సహాయ సహకారాలతో తీసుకెళ్తామని, గ్రామం మొత్తం ఏకతాటిపై ఉంచి,ఏ నిర్ణయం తీసుకున్న అందరి ఆమోదంతో తీసుకుంటామని, అభివృద్ధిలో బుగ్గపాడు గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణను నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- స్వీకరించిన ఫామ్ లను డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి
- ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు చేయాలి
- మధిర, ఎర్రుపాలెం మండలాలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**మధిర /ఎర్రుపాలెం ప్రజా జ్యోతి**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా, పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర పట్టణంతో పాటు ఎర్రుపాలెం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న విధానం, నింపిన ఫారాలను స్వీకరిస్తున్న తీరు, ఓటర్ల వివరాలను నమోదు చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు కాలనీలు, నివాస ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్ ఓటర్లతో నేరుగా మాట్లాడారు. ఎన్యూమరేషన్ ఫారాలపై వారికి ఉన్న సందేహాలు, అపోహలను తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ఉద్దేశ్యం, ఫారాల ప్రాముఖ్యత, సకాలంలో వివరాలు అందజేయాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా బీఎల్ఓ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే వివరాలను నమోదు చేయాలని, సమాచార నమోదులో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితానే మూలాధారం అని, అందులో ప్రతి ఓటరు వివరాలు తప్పుల్లేకుండా నమోదు కావడం అత్యంత కీలకమని ఆయన అన్నారు. ప్రతి నమోదు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బీఎల్ఓ రోజువారీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని తమ పరిధిలోని ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించి, పూర్తి చేసిన ఫారాలను నిర్దేశిత గడువు లోగా తిరిగి స్వీకరించి డిజిటైజేషన్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎవరూ మిగిలిపోకుండా ప్రతి కుటుంబాన్ని చేరుకోవాలని, సర్వే ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ సమయంలోనే ఓటర్లకు ఎదురయ్యే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని, తప్పుడు ప్రచారం లేదా అపోహలకు ఆస్కారం లేకుండా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్లలో విశ్వాసం పెంపొందించడం,ఎన్నికల ప్రక్రియపై స్పష్టత కల్పించడం బీఎల్ఓల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఓటరు తన వ్యక్తిగత వివరాలను సక్రమంగా నమోదు చేసి, పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను నిర్ణీత గడువు లోగా సంబంధిత బీఎల్ఓలకు అందజేసి ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.పారదర్శకమైన, విశ్వసనీయమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని ఆయన కోరా రు. అధికారులు, రాజకీయ పార్టీలు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే నాణ్యమైన ఓటరు జాబితా సిద్ధమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, మధిర మండల తహసీల్దార్ రాంబాబు, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ సునీత ఎల్జిబెత్, మధిర మున్సిపల్ కమిషనర్, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అవినీతి చరిత్ర ప్రజలకు తెలుసు

- నేర చరిత్ర గురించి అందరికి తెలుసు
- మాపై తప్పడు ఆరోపణలు నిరూపించు



**నేలకొండపల్లి, జూలై 7 ప్రజా జ్యోతి:** రహదారులు వేయకుండా బిల్లులు తీసుకునే చరిత్ర ఎవరికి ఉందో ప్రజలకు తెలుసునని కోనాయిగూడెం మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ అన్నారు. మండలం లోని కోనాయిగూడెం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు...పంచాయతీ లో రోడ్లు వేయకుండా... కాగితాల పై వ్రాసుకుని తీసుకునే చరిత్ర ప్రస్తుత సర్పంచ్ కోటి సైదారెడ్డి కి ఉంటుందన్నారు. చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా తప్పుడు ఆరోపణలు తో తప్పించుకోలేవన్నారు. దొంగ బిల్లులు తీసుకోవాల్సిన దుస్థితిలో మేము లేవన్నారు. గ్రామస్తుల. పై దాడులు చేసి జైలు శిక్షలు అనుభవించి...రౌడీషీటర్ చరిత్ర మాకు లేదన్నారు. పంచాయతీ కి సంబంధించిన బోరు తాము వేసుకోలేదన్నారు. మాపై ఎలాంటి కేసులు లేవన్నారు. అవినీతి చేసి బతకాల్సిన అవసరం మాకు పట్టలేదన్నారు. మాపై ఆరోపణలు చేసిన వ్యక్తి చరిత్ర ప్రజలందరికీ తెలుసున్నారు. పంచాయతీ తీర్మానం, ఎంబీ రికార్డు, క్వాలిటీ కంట్రోల్ రిపోర్ట్ ఇలా అనే క నివేదికలు ఉంటాయన్నారు. ఎవరి పైనో ఆధారపడి బతకాల్సిన అవసరం అం తకన్నాలేదన్నారు. నీలాంటి తప్పుడు, ఆసత్య ఆరోపణలు చేస్తే చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అధికార పార్టీలో ఉండి... సర్పంచ్ గా మమల్ని ఇబ్బందు లు పెట్టాలని చూశావు..కానీ ఏమీ చేయలేకపోయావన్న విషయం ను గుర్తుంచుకోవాలన్నారు. నెల కు కనీసం రెండు రోజులు కూడ చెత్త ట్రాక్టర్ వేయలేక...దోమ ల మందు పిచికారి చేయకుండా... పాలన సాగించే నీకు మా గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. విద్యుత్ బల్బులు ఎక్కడ తీసుకున్నావో..ఎంత కు బిల్లులు పెట్టాలని చూసినావో అన్ని వెలుగులోకి తీసుకోస్తామన్నారు. తప్పుడు ఆరోపణలు మానుకోని పాలన సాగించున్నారు.

## పాఠశాలకు దాతల సహకారం మరువలేనిది

- మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య

**బోనకల్, జులై 7(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సహాయం అందించడంలో దాతల సహకారం మరువలేనిదని బోనకల్ మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య అన్నారు. మంగళవారం పెద్ద బీరవల్లి ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన విద్యార్థుల కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన పెద్దప్రోలు కోటేశ్వరావు సహకారంతో ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 40 మంది విద్యార్థులకు సుమారు ఏడు వేల రూపాయలు చేసే సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ... తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈ స్థాయికి ఎదిగానని, త్వరలోనే ప్రాథమిక పాఠశాలలో కూడా అల్పాహారం అందించబడుతుందని, ఉపాధ్యాయులు సమాజం సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరావు, పెద్దప్రోలు కోటేశ్వరరావు, గ్రామ సెక్రెటరీ తలుపుల రాము, గ్రామ పెద్దలు తాళ్లూరు కోటేశ్వరరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ముంతాజ్ ఖాతమ్, ప్రధానోపాధ్యాయులు ఎం నరేష్, ఉపాధ్యాయులు గుగులోతు రామకృష్ణ,రెడ్డి బోయిన ఉద్దండు, పివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి మళ్లీ కేసీఆర్ రే శ్రీరామరక్ష

- సామాన్యుల నుంచి వస్తున్న ఒకే ఒక్క మాట
- మధిర, బోనకల్ లో యూరియా దొరకని దైన్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్ర ధ్వజం



**బోనకల్, జూలై 7 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ కేసీఆర్ రే దిక్కు, ఆయనే శ్రీరామరక్ష అని, ఇవాళ రాష్ట్రంలోని ప్రతి సామాన్యుడు చెప్తున్నాడనీ, కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి పొరపాటు చేశామని, కేసీఆర్‌ను ఓడించుకొని పెద్ద తప్పు చేశామని స్వయంగా కాంగ్రెస్‌కు ఓటేసిన వారే ఇవాళ చంపలేసుకుంటున్నారని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. మంగళవారం బోనకల్ మండలం రావినూతల గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ...గతంలో మొక్కజొన్న పంట నష్టం జరిగితే స్వయంగా కేసీఆర్ గారే ఈ ప్రాంతానికి వచ్చి ఎకరానికి రూ.10,000 ఇస్తామని ప్రకటించి, వెంటనే రైతుల అకౌంట్లలో వేసారని గుర్తుచేశారు. భారతదేశ చరిత్రలోనే మొక్కజొన్నకు ఆ స్థాయిలో సాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారేనని కొనియాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.15,000 రైతు భరోసా, తులం బంగారం, మహిళలకు రూ.2,500, స్కూటీలు ఇస్తామని చెప్పి ఇవాళ అన్నింటికీ ఎగ్గొట్టిందని మండిపడ్డారు. చివరకు రైతులు యూరియా ఎరువును తమ సొంత డబ్బులు పెట్టి కొనుక్కుందామన్నా మధిర, బోనకల్లు మండలాల్లో యూరియా దొరకడం లేదన్నారు. రైతులు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ లోని వత్సవాయి, మక్కపేట, జగ్గయ్యపేటలకు వెళ్లి యూరియా తెచ్చుకోవాల్సిన దైన్య స్థితికి కాంగ్రెస్ దిగజారిందని విమర్శించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రస్తావన తెస్తూ.. రావినూతలలో బీఆర్ఎస్ అభ్యర్థి సైదా ఓడిపోయినప్పటికీ, కాంగ్రెస్ ఆఫర్ చేసిన ప్రలోభాలకు లొంగకుండా నిలబడ్డారని అభినందించారు. చింతకాని మండలం సీతంపేటలో కాంగ్రెస్ ఆడిన లోపాయికారీ డ్రామాలను గుర్తుచేస్తూ..ప్రలోభాలకు లొంగిపోయే వాడికి లొంగుబాటే ఉంటుందని, పోరాడే వాడికే విజయాలు వస్తాయని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇవాళకి ఇవాళ రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్ల సవరణ కార్యక్రమంపై అత్యంత 'సర్' ప్రక్రియపై పార్టీ శ్రేణులను, అప్రమత్తం గా ఉండాలన్నారు.ఈ ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని ఎవరూ చులకనగా తీసుకోవద్దన్నారు.కేవలం బీఎల్ఓలు, అంగన్‌వాడీ టీచర్లు వచ్చి ఫారాలు ఇచ్చి పోతారు, వాళ్లే పూర్తి చేస్తారు అనుకుంటే పొరపాటే. గతంలో ఈ ప్రక్రియ జరిగిన బెంగాల్, తమిళనాడు, బీహార్ వంటి రాష్ట్రాలలో లక్షల సంఖ్యలో ఓట్లు గల్లంతయ్యాయని తెలిపారు.ముఖ్యంగా మైనారిటీల ఓట్లను, పక్కాగా మనకు పడే ఓట్లను మనకు అర్థం కాకుండానే ఓటర్ లిస్ట్ నుండి తొలగించే పెద్ద కుట్ర ఈ కార్యక్రమంలో జరుగుతోందన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకుల వద్దకే ఈ లిస్టులు పోయి ఫైనలైజ్ అవుతాయని అనుమానం వ్యక్తం చేశారు.నేను ఈ ఊర్లోనే పుట్టాను, మా తాతల కాలం నుండి ఇక్కడే ఉన్నాం.. నా ఓటుకేం కాదులే అని నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు. ఒక్కసారి ఈ లిస్టులో ఓటు పోతే మళ్లీ రావడం చాలా కష్టం. అందువల్ల ప్రతి బూత్ పరిధిలోని మన ఏజెంట్లు ముఖ్య నాయకులు ప్రతి ఓటరు చేత బీఎల్ఓలను పిలిపించి వివరాలను ఆన్‌లైన్‌లో కచ్చితంగా అప్‌లోడ్ చేయించుకోవాలని వివరించారు.ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మాజీ రైతుబంధు కన్వీనర్ వేమూరు ప్రసాద్, నాయకులు పారా ప్రసాద్, మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, మూడవత్ సైదా, తన్నీరు పుల్లారావు, బెజవాడ మల్లికార్జునరావు, సత్యనారాయణ, కంచర్ల బాబు, గణపతి, వెంగళ కనకయ్య , గద్దల వెంకటేశ్వర్లు, షేక్ పెంటు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిస్పెన్సరీలో వైద్యురాలు నియామకం

- ఫలించిన ఐ.ఎన్.టి.యు.సి చర్చలు వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు హర్షం



**సత్తుపల్లి జూలై07(ప్రజా జ్యోతి)**సింగరేణి సత్తుపల్లి ఏరియా డిస్పెన్సరీలో వైద్యుల కొరతపై ఇటీవల ఐ.ఎన్.టి.యు.సి తరఫున మినిమం వేజెస్ చైర్మన్, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ సీఎం ఓకు, జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించి, చర్చిలో జరిపిన విషయం తెలిసిందే.ఈ వినతికి సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం మంగళవారం సత్తుపల్లి డిస్పెన్సరీలో ఒక వైద్యురాలని డాక్టర్ విజయ హారికను నియమించడం జరిగింది.ఆమెను మా యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు వారి బృందం శాలవతో సత్కరించినారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన జనక్ ప్రసాద్ కి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ కి, సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ చింతల శ్రీనివాస్ కి ఐ ఎన్ టి యు సి సత్తుపల్లి వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అయితే సత్తుపల్లి ఏరియాలో కార్మికులు, అధికారులు, వారి కుటుంబ సభ్యుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని,ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లల వైద్య సేవల కోసం ఒక పిడియాట్రిక్ (శిశు వైద్య) నిపుణుడిని వెంటనే నియమించాలని కోరారు. సత్తుపల్లి ప్రాంత ప్రజలు కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతిపాదిత 6 పడకల ఆసుపత్రి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని, ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన వైద్యులు, నర్సులు, పారామెడికల్, ఇతర సిబ్బందిని కూడా తగిన సంఖ్యలో నియమించాలని ఐ ఎన్ టి యు సి తరఫున యాజమాన్యాన్ని కోరుతున్నామని తెలిపారు.కార్మికుల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన ప్రతి అంశంలోనూ మా యూనియన్ నిరంతరం పోరాడుతుందని, కార్మికుల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని వైస్ ప్రెసిడెంట్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళి కృష్ణ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ ఫర్జానా, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షుక్ బాబు, ఫిట్ సెక్రటరీలు సీతారామరాజు, నగేష్,ఇక్బాల్, ప్రమీల సతీష్, చారి డిఎల్ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణ ప్రక్రియ పరిశీలన

- అధికారులు చిన్న పొరపాటు చేసినా ఓట్లు గల్లంతే
- ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



**బోనకల్,జూలై 07(ప్రజా జ్యోతి ):**బోనకల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులు నిర్వహిస్తున్న ఓటర్ల సవరణ శిబిరాన్ని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్ రాజు మంగళవారం సందర్శించి, పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్ల నుంచి పూర్తి చేసిన సవరణ ఫారాలను తిరిగి స్వీకరిస్తున్న తీరును, నమోదు ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు గారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు సమన్వయంతో ప్రతి ఓటరు వివరాలను సేకరించాలని కోరారు. ఓటు హక్కు నమోదు కోసం ఓటర్ల నుంచి అవసరమైన సరైన ఆధారాలను తీసుకొని, వాటిని పక్కాగా ఆన్‌లైన్ చేయాలన్నారు. ఈ 'సర్' కార్యక్రమంలో అధికారులు ఎటువంటి చిన్న పొరపాట్లు చేసినా సామాన్య ఓటర్ల ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని, కావున సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండ, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు వేమూరి ప్రసాద్, కాకాని శ్రీనివాసరావు, బంధం నాగేశ్వరరావు, పారా ప్రసాద్, గుండపనేని సుధాకర్ రావు, ఇటికల శ్రీనివాస్, తేల్లూరి రమేష్, షేక్ మీరా సాహెబ్, గద్దల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బీమా భరోసా

- టీ ఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**కల్లూరు, జులై 07 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిస్తున్న రూ. 1 కోటి ఉచిత బీమా పథకంపై అవగాహన కల్పించేందుకు టీ ఎస్ యూటీ ఎఫ్ కల్లూరు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి కల్లూరు స్టేట్ బ్యాంక్ శాఖ మేనేజర్ తేజావత్ కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై, ప్రభుత్వ ఉద్యోగాలు ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వ జీతభత్యాల ప్యాకేజీ ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఈ పథకం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జీతభత్యాల ప్యాకేజీ కింద నమోదు చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న రూ.1 కోటి ఉచిత బీమా సదుపాయాన్ని పొందాలని సూచించారు. అలాగే స్టేట్ బ్యాంక్ వాట్సాప్ బ్యాంకింగ్ సేవలు యోనో మొబైల్ యాప్ ద్వారా అందుబాటులో ఉన్న సేవలు ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న ప్రత్యేక బ్యాంకింగ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉద్యోగులకు అవసరమైన అన్ని బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో టీ ఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె. విజయ్ కుమార్ మండల మండల నాయకులు మండల నాయకులు ఎర్నం అప్పారావు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జి సుధీర్, మండల కార్యదర్శిలు బి రాంబాబు, బి లక్ష్మణ్, సీనియర్ నాయకులు చావా శ్రీనివాసరావు, కాపు ఆదినారాయణ స్వామి, టంగుటూరి రాంబాబు, వై నాగరాజు, ఎన్ మధు, ఎన్ ప్రసాద్, బి శ్రీను, కే నవ్య, ఏ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు చేయూతగా సుధారాణి

- సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల
- సత్తుపల్లి లోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో, విద్యార్థుల నోట్స్ లు పంపిణీ

**సత్తుపల్లి జూలై07(ప్రజా జ్యోతి)** పేద విద్యార్థులకు చేయూత అందించాలని సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల సుధారాణి అన్నారు. ఎన్టీఆర్ కాలనీలోని లోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం 153 మంది విద్యార్థులకు నోట్స్ లు పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో ఔషధ మొక్కలు నాటి,మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని, అప్పుడే వారు చదువులో రాణింగలుగుతారని సుధారాణి అన్నారు. విద్యను మించింది ఏదీ లేదని, పేదరికం వల్ల ఏ ఒక్కరూ చదువుకు దూరం కావొద్దన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు లాల్ అహ్మద్,ఉపాధ్యాయులు శేషు కుమార్ నరసింహారావు,లక్ష్మీ, లావణ్య,విజయ పాల్గొన్నారు.



## ఆశాలు గ్రామాలకు చాలా ప్రాముఖ్యం

- డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎన్ వేణు మాధవరావు
- గ్రామాలను వ్యాధి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి
- జిల్లా డిపిఎమ్ఓ కృష్ణ
- ఆశా డే కార్యక్రమాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ, డిపిఎమ్ఓ



**బోనకల్, జులై 7 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరుగుచున్న ఆశాడే కార్యక్రమంనకు ఖమ్మం డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎన్ వేణు మాధవరావు, డిపిఎమ్ఓ కృష్ణ మంగళ వారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలతో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ.. ఆశ కార్య కర్తలు గ్రామాలకు చాలా ప్రాముఖ్యమైన వారని మరింతగా వారి సేవలు గ్రామ ప్రజలకు అందించాలని కోరారు గర్భిణీ స్త్రీల నమోదు అసంక్రమిత వ్యాధుల గణనా లెప్రసి టీబి, సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రభుత్వం వారూ ఏర్పాటు చేయబడిన అన్ని హెల్త్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.ప్రస్తుతం జరుగుతున్న స్టాప్ డయేరియా ప్రోగ్రాం ఆళ్లపాడు, కలకోట, చొప్పకట్లపాలెం లో జరుగుతున్న ఫైలేరియా సర్వే లలో తమ వంతు సహకారం అందించి గ్రామాలను వ్యాధీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ వేముల స్రవంతి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ కావ్య, డాక్టర్ రవళి, డాక్టర్ ఏంజెల్స్, పిడిఎంఓ లు సాయి లక్ష్మి, సింధు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ సూపర్వైజర్లు శోభారాణి, వెంకటేశ్వరరావు, రాధా లత, ఉదయ్ శ్రీ, రమాదేవి, రాజకుమార్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ కట్టుబడి ఉంది

- ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఇన్ చార్జి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ తెలిపారు.ఖమ్మం నగరంలోని పిస్తా హౌస్ రెస్టారెంట్ లో భోజనం చేసిన అనంతరం తన కుమార్తె అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఒక వినియోగదారుడు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంబంధిత రెస్టారెంట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత,పరిశుభ్రత, నిల్వ విధానాలు, వంటశాల నిర్వహణ,ఆహార భద్రత ప్రమాణాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా రెండు ఆహార పదార్థాల చట్టబద్ధ (Act) నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు.ఈ సందర్భంగా ఇన్ చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ శరత్ మాట్లాడుతూ,ప్రయోగశాల నివేదికలు అందిన అనంతరం వాటిలో తేలిన ఫలితాల ఆధారంగా ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు సురక్షితమైన,నాణ్యమైన ఆహారం అందేలా జిల్లాలోని హోటళ్లు,రెస్టారెంట్లు,బేకరీలు,స్వీట్ షాపులు, ఇతర ఆహార వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించడంతో పాటు,నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని,ఆహార భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.వినియోగదారులు ఆహారం తీసుకునే సమయంలో పరిశుభ్రత, నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని,నాసిరకం,కలుషితమైన లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఎటువంటి రాజీ లేకుండా ఫుడ్ సేఫ్టీ శాఖ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,కలెక్టర్,పోలీస్ కమిషనర్ , సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లతో కలిసి సమావేశంలో మాట్లాడుతూ ప్రజా పాలన గావిస్తూ రైతు క్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వ రథ సారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజా పాలన గావిస్తున్న ప్రభుత్వాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు సోదరులు,కాంగ్రెస్ నాయకులు ,కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లు అహర్నిశలు శ్రమిస్తున్నారని రైతు మేళా, రైతు ఆశీర్వాద సభ. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా నిధులు 9000 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో అతి తక్కువ కాలంలో జమ చేసి రికార్డు సృష్టించారని,అదే విధంగా రైతుల కొరకు 150 పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారని వ్యవసాయ,ఉద్యానవనం,పశుసంవర్ధక, మత్స్య, పాల ఉత్పత్తి,సేంద్రియ వ్యవసాయం,వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక,సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ శాస్త్రవేత్తలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తున్నారని ,రాష్ట్రం ప్రజా పాలన గావిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని,ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయటానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, జిల్లా లోని నలుమూలల గ్రామ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# చికెన్ దుకాణాల్లో ధరల నియంత్రణ, అధికారుల నిర్లక్ష్యం

- వినియోగదారుల దోపిడీ
- చికెన్ ధరల దోపిడి






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానికంగా ప్రస్తుతం చికెన్ నడుపుతున్న యాజమాన్యం చికెన్ షాపుల్లో ధరల పట్టికల మాయంచికెన్ షాపుల్లో ప్రతిరోజూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధరల పట్టిక ఎందుకు ప్రదర్శించడం లేదు.విక్రయ కేంద్రాల ముఖద్వారం వద్ద రేట్ బోర్డులు ఏర్పాటు చేయాలనే నిబంధనను వ్యాపారులు ఎందుకు తుంగలో తొక్కుతున్నారు.బోర్డులు లేకపోవడం వెనుక వినియోగదారులను మోసం చేసే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది కదా చికెన్ షాపులను తనిఖీ చేసి,ధరల పట్టికలను తనిఖీ చేయాల్సిన బాధ్యత ఏ శాఖది.వినియోగదారులకు ఈరోజు అసలు ధర ఎంతో తెలియకుండా వ్యాపారం చేయడం చట్టవిరుద్ధం కాదా ధరల పట్టికలు లేని షాపులపై ఇప్పటివరకు అధికారులు తీసుకున్న చర్యలు ఏంటి బోర్డులు పెట్టని వ్యాపారులకు లైసెన్సులు ఎలా కొనసాగిస్తున్నారు.నిబంధనలు పాటించని చికెన్ సెంటర్లకు నోటీసులు ఎందుకు జారీ చేయడం లేదు.రేట్ బోర్డులు లేకపోవడాన్ని అధికారులు ఎందుకు సాధారణ విషయంగా వదిలేస్తున్నారు.ప్రతి చికెన్ దుకాణంలో డిజిటల్ లేదా స్పష్టమైన ధరల బోర్డు ఉండేలా ఎందుకు చర్యలు తీసుకోరు.ఆదివారం వస్తే చాలు ఇష్టారాజ్యం ఆదివారం వస్తే చాలు చికెన్ ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటడానికి కారణం ఏంటి డిమాండ్ ఎక్కువగా ఉందని ఆదివారాల్లో రేట్లను ఇష్టానుసారంగా పెంచడం దోపిడీ కాదా వారాంతాల్లో చికెన్ షాపుల యాజమాన్యాలు సొంతంగా రేట్లు నిర్ణయించుకోవడానికి వారికేమైనా ప్రత్యేక హక్కులు ఉన్నాయాఆదివారం సగటు సామాన్యుడు నాన్‌వెజ్ తినకూడదనే విధంగా ధరలు పెంచడం ఎంతవరకు న్యాయం,శనివారం ఉన్న ధర ఆదివారానికి రూ. 40 నుండి రూ. 50 ఎలా పెరుగుతుంది.పౌల్ట్రీ ఫారాల నుంచి వచ్చే రేట్లకు,ఆదివారం వీరు అమ్మే రేట్లకు సంబంధం ఎందుకు ఉండటం లేదు.ఆదివారాల్లో ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ బృందాలు చికెన్ మార్కెట్లలో తనిఖీలు ఎందుకు చేయవు,సామాన్యుడి బలహీనతను ఆసరాగా చేసుకుని వ్యాపారులు చేస్తున్న ఈ సిండికేట్ దందాకు అడ్డుకట్ట వేసేదెవరు.ఆదివారం విక్రయాల ద్వారా వచ్చే అక్రమ లాభాలపై కమర్షియల్ టాక్స్ అధికారులు ఎందుకు నిఘా పెట్టరు.ఆదివారం వినియోగదారులు ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు ఎందుకు అందుబాటులో లేవు

### ››› అధికారుల ఆదమరపు - నిర్లక్ష్యం ...

చికెన్ మార్కెట్లో జరుగుతున్న ఈ బహిరంగ దోపిడీపై సంబంధిత అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు.లీగల్ మెట్రాలజీ (తూనికలు, కొలతల శాఖ) అధికారులు చికెన్ షాపుల వైపు ఎందుకు కన్నెత్తి చూడటం లేదు.ఆహార భద్రతా అధికారులు కేవలం నాణ్యతనే కాకుండా ధరల నియంత్రణను ఎందుకు పట్టించుకోరు.చికెన్ వ్యాపారుల నుంచి అధికారులకు ఏమైనా మామూళ్లు అందుతున్నాయా అందుకేనా ఈ ఉదాసీనత ప్రజల నుంచి ఇన్ని ఫిర్యాదులు వస్తున్నా, పౌరసరఫరాల శాఖ ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది.చికెన్ రేట్లను స్థిరీకరించడానికి స్థానిక మున్సిపల్ అధికారులు ఎందుకు చొరవ చూపడం లేదు.ప్రతి జిల్లాలో లేదా నియోజకవర్గంలో ధరల పర్యవేక్షణ కమిటీలు ఏమయ్యాయి.అధికారులు ఏటా ఎన్ని చికెన్ షాపులపై దాడులు చేసి జరిమానాలు విధించారో ఆ వివరాలు బహిరంగపరచగలరాప్రజాధనంతో జీతాలు తీసుకుంటున్న అధికారులు,ప్రజలు నష్టపోతుంటే ఎవరి కోసం పనిచేస్తున్నారు.నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులపై ప్రభుత్వం ఎందుకు క్రమశిక్షణా చర్యలు తీసుకోదు.

### ››› నిర్ధారణ లేని రేట్లు -సిండికేట్ దందా....

ఒకే ఊరిలో, ఒక వీధిలో ఉన్న చికెన్ షాపునకు పక్క వీధిలో ఉన్న షాపునకు రేట్లలో అంత వ్యత్యాసం ఎందుకు ఉంటుంది.చికెన్ రేట్లను అసలు ఎవరు నిర్ధారిస్తారు. ప్రభుత్వమా లేక ప్రైవేట్ అసోసియేషన్లా ప్రైవేట్ పౌల్ట్రీ బడా వ్యాపారులు సృష్టించే కృత్రిమ కొరతను ప్రభుత్వం ఎందుకు అరికట్టలేకపోతోంది.స్కిన్‌లెస్, లైవ్ బర్డ్, బోన్‌లెస్ చికెన్‌ల ధరలపై ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లలో రోజువారీ సమాచారం ఎందుకు ఉంచడం లేదు.మార్కెట్ యార్డుల ద్వారా చికెన్ ధరలను ప్రతిరోజూ ఉదయాన్నే ఎందుకు ప్రకటించకూడదు.వ్యాపారులు తమకు తోచినట్లుగా రేట్లు మార్చుకుంటుంటే సామాన్యుడి బడ్జెట్ ఏమవ్వాలి.చికెన్ రేట్ల నియంత్రణకు ప్రభుత్వం ఎందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని లేదా మార్గదర్శకాలను తీసుకురావడం లేదు.కోళ్ల ఫారాల యజమానుల సిండికేట్‌ను బద్దలు కొట్టడానికి ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులు ఏంటి హోల్‌సేల్ ధరకు, రిటైల్ ధరకు మధ్య ఉండాల్సిన గరిష్ట లాభాల శాతం పై స్పష్టత ఎందుకు లేదు.వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం చికెన్ మార్కెట్లకు వర్తించదా.రేట్ల రేఖ ఆగ్రహానికి గురవుతున్న ప్రజల ఆవేదన పాలకులకు వినిపించడం లేదా నిత్యావసర వస్తువులతో పాటు చికెన్ ధరలు కూడా పెరిగితే మధ్యతరగతి కుటుంబాలు ఎలా బతకాలి.ప్రజలు తాము మోసపోతున్నామని తెలిసినా,ప్రత్యామ్నాయం లేక ఎంతకాలం ఇలా నిశ్శబ్దంగా భరించాలి.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతు బజార్ల తరహాలో 'ప్రభుత్వ చికెన్ విక్రయ కేంద్రాలను' ఎందుకు ఏర్పాటు చేయకూడదు.చికెన్ షాపుల్లో జరుగుతున్న తూకాల మోసాలన అడ్డుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.సామాన్యుడి ప్లేటులో ముక్క లేకుండా చేస్తున్న ఈ ధరల పెరుగుదలపై ప్రజా ప్రతినిధులు అసెంబ్లీలో ఎందుకు మాట్లాడరు.ధరల దోపిడీపై ప్రజలు తిరగబడితే కానీ యంత్రాంగం కదలకుండా ఉంటుందా ప్రతి చికెన్ దుకాణదారుడు కచ్చితంగా కొనుగోలు రసీదు (Bill) ఇచ్చేలా ఎందుకు నిబంధనలు కఠినతరం చేయరు.అక్రమంగా రేట్లు పెంచే బ్లాక్ మార్కెట్ వ్యాపారుల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసే ధైర్యం అధికారులకు ఉందా ఇప్పటికైనా నిద్రపోతున్న అధికార యంత్రాంగం మేల్కొని చికెన్ మార్కెట్‌ను క్రమబద్ధీకరిస్తుందా లేదా ఈ ప్రశ్నలు చికెన్ వ్యాపారంలో జరుగుతున్న అక్రమాలను, వ్యవస్థలోని లోపాలను నిలదీయడానికి పూర్తిస్థాయి ఆయుధాలుగా పనిచేస్తాయి.

# వైద్య పరీక్షల్లో కలవాల సుప్రజ ప్రతిభ



- **పట్టుదలతో చదివితే లక్ష్యం సాధించవచ్చు**
- **కలవాల సుప్రజకు అభినందనలు**
- **అభినందించిన బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ**

**బోనకల్,జూలై 7(ప్రజా జ్యోతి):** జాతీయ వైద్య అర్హత పరీక్షల్లో బోనకల్ మండల కేంద్రానికి చెందిన కలవాల సుప్రజ ప్రతిభ చాటింది. నేటి పోటీ ప్రపంచంలో లక్ష్యసాధనకు కష్టపడి చదవడం, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసమే విజయానికి మూలమని, పట్టుదలతో చదివితే లక్ష్యం సాధించవచ్చునని బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ అన్నారు. బోనకల్ మండలానికి చెందిన కలవల సుప్రజ జాతీయ వైద్య అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ఆమెను బానోతు కొండ అభినందించారు.విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన విద్యార్థులు దేశంలో వైద్య వృత్తిని నిర్వహించేందుకు నిర్వహించే జాతీయ స్థాయి వైద్య అర్హత పరీక్షలో సుప్రజ విజయం సాధించడం విశేషమని అన్నారు. ఈ విజయం ఆమె వ్యక్తిగత విజయమే కాకుండా బోనకల్ మండలానికి, విద్యార్థి సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.ప్రస్తుత కాలంలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు లక్ష్యంపై స్పష్టతతో పాటు క్రమశిక్షణ, సమయ పాలన, నిరంతర సాధనను అలవాటు చేసుకుంటే ఎలాంటి పోటీ పరీక్షలోనైనా విజయం సాధించవచ్చని బానోతు కొండ సూచించారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి జాతీయ స్థాయిలో తమ ప్రతిభను నిరూపిస్తున్నారని, అలాంటి విజయాలు మరెందరో యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.కలవల సుప్రజ సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కలవల సుప్రజ మాట్లాడుతూ.. తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం, నిరంతర కృషియే కారణమని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని కష్టపడి చదివితే విజయం తప్పక సాధ్యమవుతుందని అన్నారు. వైద్య రంగంలో నిబద్ధతతో సేవలందిస్తూ సమాజానికి ఉపయోగపడే వైద్యురాలిగా ఎదగడమే తన ఆశయమని పేర్కొన్నారు.విద్యార్థులు అపజయాలకు భయపడకుండా వాటిని విజయానికి మెట్టుగా భావించి ముందుకు సాగాలని, చదువే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తివంతమైన ఆయుధమని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.

# మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ నూతన గృహప్రవేశం

- **హాజరైన ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**



**బోనకల్, జులై 7 (ప్రజా జ్యోతి):** బోనకల్ మండల మాజీ వైస్ ఎంపీపీ, బోనకల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు గుగులోతు రమేష్ నూతన గృహప్రవేశ వేడుక మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరయ్యారు. నూతన గృహాన్ని సందర్శించి రమేష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆశీస్సులతో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యువ నాయకులు, గ్రామ పెద్దలు, స్నేహితులు, బంధువులు పాల్గొని నూతన గృహప్రవేశం సందర్భంగా రమేష్ దంపతులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. వేడుక అనంతరం అతిథులకు సాంప్రదాయ విందు ఏర్పాటు చేయగా, హాజరైన వారంతా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన గృహంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గృహప్రవేశ వేడుకకు బోనకల్ మాజీ జడ్పిటిసి బానోతు కొండ, బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, రాజకీయ పార్టీ నాయకులు పెద్దలు అతిథులు పెద్ద ఎత్తున హాజరై ఆత్మీయత, ఆనందోత్సాహాల మధ్య నూతన గృహప్రవేశం విజయవంతంగా ముగిసింది.

# మధిరలో ఘనంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

- **ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ**



**మధిర ప్రజా జ్యోతి** మండలం కేంద్రంలోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాలు ఆత్మడు మహాజన సూర్యుడు వృద్ధులు వితలాంతలు ఆత్మీయుడు ఆరోగ్య శ్రీ ప్రాణదాత పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పిస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు మధిర పట్టణంలోని సుశీల డిగ్రీ కాలేజ్ దగ్గర ఉన్న ఆదరణ సేవా ఫౌండేషన్ ఆశ్రమంలో వృద్ధులు మధ్య కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఎమ్మార్పీఎస్ స్థానిక ఆఫీస్ నందు జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మార్పిస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కురపాటి సునీల్ మాదిగ ఎమ్మెస్పి నగరం మండల నాయకులు ఎస్.కె రంజాన్ మందకృష్ణ మాదిగ గారి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల చిరకాల కాంక్ష వర్గీకరణ సాధించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది, వర్గీకరణ సాధనలో మాదిగల అమరులు త్యాగాలను వర్ణించలేనివి నిజమైన త్యాగస్ఫూర్తిని, తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి రత్నాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పార్శపు ఏనూక మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయవరపు దేవదాస్ మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మేష పోగు ఇర్మియ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, పల్లె పోగు స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ మధిర మండల నాయకులు, వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ కొండూరు రాజేష్ మాదిగ ఎర్రుపాలెం ఎమ్మెస్ మండల అధ్యక్షుడు, గట్టి గుండె కిషోర్ ఎర్రుపాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింతిరాల సురేష్ మాదిగ రాష్ట్ర విద్యార్థి సంఘ నాయకులు సగుర్తి శ్యామ్ మాదిగ విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరుగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

- **పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు**



**వేంసూరు జూలై 7 ప్రజా జ్యోతి** మండల కేంద్ర పరిధిలోని కల్లూరుగూడెం గ్రామంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ ఎంఆర్పిఎస్ శ్రేణులు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుక సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు గ్రామస్తులు అందరు కలిసి మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ శ్రేణులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న చింతకాని సర్పంచ్

- **కిలారు మనోహర్ బాబు**

**చింతకాని జులై 07 ప్రజాజ్యోతి :** చింతకాని మండల కేంద్రంలో గఫూర్ –ఫాతిమా దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కల నెరవేరింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నూతన ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేసి రిబ్బన్ కత్తిరించడం జరిగింది బాల్యం నుండి పూరిగుడిసెలో గడిపిన మాకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకోవడానికి సహకరించిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబుకి



మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రభుత్వానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతకాని వార్డు మెంబర్లు కిలారు బాబురావు, మరియు కాంగ్రెస్ నాయకులు కోలా నాగేశ్వరవు, మండల ముస్లిం సంఘ అధ్యక్షులు షేక్ జానిమియా తదితరులు పాల్గొన్నారు.

# భరణిపాడు గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

- **గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం**
- **సర్పంచ్ పరసా ప్రసాద్**



**వేంసూరు జూలై 7 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని భరణిపాడు గ్రామంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన మంగళవారం జరిగింది గ్రామంలోని కొత్త కాలనీలోని స్కూల్ ఎదురుగా ఉన్న రెండవ రోడ్డు నిర్మాణం ప్రారంభ పనులు జరిగాయి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామంలోని ప్రతిరోడ్డును సీసీ రోడ్డుగా ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఎంచుకొని అందులో భాగంగా గ్రామంలో సిమెంట్ రోడ్డు మంజూరయ్యాయి ఆ పనులను సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు గ్రామ పెద్దల సహకారంతో ప్రారంభం చేశారు గ్రామంలోని ప్రతిరోడ్డును సిమెంట్ రోడ్డుగా మార్చాలని ధ్యేయంతో పని చేస్తున్నాము అందరి అభివృద్ధి కోసం రోడ్డు అభివృద్ధి కోసం పాటుపడతామని సర్పంచ్ పరసా ప్రసాద్ చెప్పారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగ్ పోగు లక్షి కూరపాటి నాని మందపాటి శ్రీధర్ రెడ్డి మోహన్ రావు మొదలైన వారు పాల్గొన్నారు

# క్వారీలో డంపర్ పల్టీ కొట్టి డ్రైవర్ మృతి

**నేలకొండపల్లి, జూలై 7 ప్రజా జ్యోతి:** క్వారీలో ప్రమాదవశాత్తు డంపర్ పల్టీ కొట్టి డ్రైవర మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోరట్లగూడెం సమీపంలోని ఓ క్వారీలో మంగళవారం డంపర్ పల్టి కొట్టింది. ఉత్తరప్రదేశ్ కు చెందిన డ్రైవర్ అక్కడిక్కడే మృతి చెందాడు. క్వారీ నిర్వహాకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో మృతదేహాంకు పోస్టుమార్టమ్ ను . నిర్వహించారు.

## రామకృష్ణాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



**చింతకాని జులై 07ప్రహజ్యోతి :** జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగమరియు మండల నాయకులు చిర్రా ఉపేందర్ చాట్ల రాజేష్ ఏర్పల హరికృష్ణ కుక్కల దిలీప్ గంధం జగజ్జివన్ రావు కట్ట వెంకటేశ్వర్లు జాన్ రాజ్ ఆధ్వర్యంలో మండలంలో మొత్తం 20 గ్రామాల్లో కృష్ణ మా దగ్గర పుట్టినరోజును ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉపేంద్ర హరికృష్ణ రాజేష్ శ్రీకాంత్ ప్రవీణ్ శంకర్ జాన్ రాజ్ మధు లవ కుమార్ అబ్రహం విజయ్ శ్రీనాథ్ రాం బాబు పుల్లారావు కిషోర్ తదితర నాయకులు గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు గౌరవ అధ్యక్షులు అధికార ప్రతినిధులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై మధిర రూరల్ పోలీసుల దాడి

- ముగ్గురు అరెస్ట్, ఇసుక టిప్పర్, కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం



**మధిర ప్రజా జ్యోతి రూరల్** పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారం క్రాస్ రోడ్ వద్ద 06-07-2026 రాత్రి నిర్వహించిన వాహన తనిఖీలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు.పోలీసులు చేపట్టిన తనిఖీలలో ఎస్కార్ట్ వాహనంగా వెళ్తున్న కారును అడ్డగించి విచారించగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇబ్రహీంపట్నం ఇసుక రీచ్ నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తెలంగాణ రాష్ట్రానికి తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. అనంతరం పోలీసులు వెంబడించి ఇసుకతో నిండిన ఒక టిప్పర్ లారీని పట్టుకోగా, మరో రెండు టిప్పర్లు అక్కడి నుండి పరారయ్యాయి.ఈ ఘటనలో కత్రాల గోపి (25), ముక్తవరపు శిఖామణి (36),నారం శెట్టి ఉమా మహేష్ (29)లను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి సుమారు 40 టన్నుల ఇసుక లోడుతో ఉన్న టిప్పర్ లారీ, ఎస్కార్ట్‌గా ఉపయోగించిన హోండా ఎక్సెంట్ కారు, నాలుగు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో నిందితులు గతంలో కూడా పలుమార్లు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడి ఖమ్మం మరియు పరిసర ప్రాంతాల్లో విక్రయించినట్లు వెల్లడించారు. ప్రధాన నిందితుల్లో ఇద్దరు పరారీలో ఉండగా, వారి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. అక్రమ ఇసుక రవాణా కేసులో పట్టుబడిన ముగ్గురు నిందితులను మంగళవారం మధిర న్యాయస్థానంలో హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వైరా సబ్ డివిజన్‌కు చెందిన ఏసీపీ శ్రీ సారంగపాణి , మధిర రూరల్ సీఐ మధు మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వైరా ఏసీపీ సారంగపాణి గారు, మధిర రూరల్ ఎస్సై విశ్వతేజ ని మరియు మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని అబినందించారు.

# పట్టణ అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ దివాకర టీఎస్
- మధిర పట్టణంలో చేపట్టిన యూజీడీ, మహా ప్రస్థానం
- వైరా చెరువు పై రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



**మధిర ప్రజా జ్యోతి** మధిర పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులతో పాటు, మహాప్రస్థానం, వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి నిర్మాణ పురోగతి, నాణ్యత, పనుల వేగంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మధిర పట్టణ అభివృద్ధికి కీలకమైన యూజీడీ వ్యవస్థ పూర్తయితే పారిశుద్ధ్య పరిస్థితులు గణనీయంగా మెరుగుపడతాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వైరా నదిపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ భవిష్యత్తులో వరదల ప్రభావాన్ని తగ్గించడంలో, నది పరివాహక ప్రాంత ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో రాజీ పడకుండా, ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.పనుల సందర్భంగా అవసరమైన నిర్మాణ సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షించాలని, ప్రతి దశను ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, పనులు జరుగుతున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.అభివృద్ధి పనుల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, మధిర మున్సిపల్ చైర్ పర్సన్, మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం ఆరాధ్యుడు చిట్టి నాయన ఎమ్మెల్యే రాగమయి

- పండుగలా దాసరి పుట్టినరోజు వేడుకలు
- పాఠశాలకు బల్లలు, పంచాయతీకి ట్రాక్టర్ వితరణ
- దాసరి కుటుంబానికి అండగా ఉంటా ....వారు అడిగింది ఇస్తాను ఎమ్మెల్యే





**సత్తుపల్లి జూలై07(ప్రజా జ్యోతి)** కోట్లకు సంపాదన ఉన్నా, ఎకౌంట్లో లక్షల రూపాయలు బ్యాలెన్స్ ఉన్నా,ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఉండే పరిస్థితుల్లో, నేటి ఆధునిక సమాజంలో స్వార్థంతో కూడిన, మనుషుల మధ్య ఒక రూపాయి ఖర్చు పెట్టాలంటే ప్రాణాలు పోతాయా అనే దృక్పథంతో చాలామంది ఉంటారు, కానీ నూటికి తక్కువ మంది దానం చేయాలని గొప్ప పేరు, సంపాదించుకోవాలనే తపన,ఏదో కొందరికి మాత్రమే అదృష్టం వరిస్తుందని, అలానే సేవ చేయాలనే దృక్పథంతో చిన్ననాటి నుంచి ఉండాలని, ఆ దృక్పథంతోనే గంగారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి జన్మదిన వేడుకలు మంగళవారం గంగారం గ్రామంలో పండుగ వాతావరణం లో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి విశిష్టఅతిథిగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని గంగారం గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. ముందుగా దాసరి కుటుంబం గ్రామపంచాయతీకి వితరణ చేసిన ట్రాక్టర్, మధుబాబు చిన్నారులకు అందించిన బాలలను ఆమె ప్రారంభించారు. పాఠశాల ఆవరణ మొత్తం కలియతిరిగి,గ్రీన్ బోర్డ్, పెయింటింగ్ పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్టి నాయన లాంటి కుటుంబం గంగారంలో ఉండటం ,గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టమని, గంగారావు శ్రీమంతుడు దాసరి కుటుంబం అని, చుట్టుపక్కల పాఠశాలలకు బల్లలు,నోట్ బుక్స్, కమ్యూనిటీ హాల్స్, గుడి, చర్చి, బతుకమ్మ ఘాట్ , డ్రైనేజీ వ్యవస్థ,సిసి రోడ్లు, కరెంటు లైన్ ,వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం కోసం బోర్లు వేపించడం వంటి బృహత్తరమైన కార్యక్రమాలు నిర్మించి,వాటి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడం, పేద ప్రజలు ఇబ్బంది పడకూడదు, వారికి ఏ సౌకర్యం కావాలంటే వాటిని ఏర్పాటు చేసి,చదువుపై దృష్టి సారించి,విద్యార్థులకు ఏ లోటు లేకుండా దాసరి వెంకటరామిరెడ్డి వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి తండ్రి బాటలో అనుసరిస్తూ,ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, తనదైన శైలి ముద్ర గంగారం గ్రామంలో చిరస్థాయిలో ఉంచుకున్నారని అన్నారు. గంగారం గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ఆయన పుట్టినరోజు సందర్భంగా అందించడం, పాఠశాల విద్యార్థులకు కింద కూర్చోకూడదని, వారికి మౌలిక వసతులు కల్పించే దిశలో బల్లలు అందించడం,గొప్ప విషయం అని అన్నారు. దాసరి కుటుంబం లాంటివారు గ్రామానికి ఒక్కరు ఉన్న చాలు అని, అభివృద్ధి విషయంలో డోకా ఉండదని, ప్రభుత్వం తరపునుంచి వారికి ఏమి కావాలన్నా నేను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. గంగారం పరిసర ప్రాంతాలలో ఉండే రామనగరం,యుపిఎస్ పాఠశాల,గంగారం, గోవిందపురం పాఠశాలలో చిన్నారులు కింద కూర్చొని చదువుకుంటున్నారని, మధుబాబు దృష్టికి తీసుకెళ్లగా,వారికి బల్లలు కావాలని శాసన సభ్యురాలు కోరగా, 10 రోజుల్లో వారికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేపిస్తానని అందరం ముందు అభయం ఇచ్చారు. పాఠశాలలో గ్రీన్ బోర్డ్,పెయింటింగ్ పరిశుభ్రతపై దృష్టి పెట్టి గంగారాన్ని బంగారం లాగా మార్చిన ఘనత దాసరి కుటుంబానిదేనని కొనియాడారు. చిన్ననాటి నుండి గ్రామానికి ఏమి కావాలన్నా దాసరి కుటుంబం వెనకాడ లేదని, అలాంటి గంగారం గ్రామంలో పుట్టటం ప్రజలు అదృష్టమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టిసారించి, విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అసెంబ్లీలో తీర్మానించారని, త్వరలో బ్రేక్ఫాస్ట్ ఏర్పాటు చేస్తారని, 25 రకాల కిట్లతో విద్యార్థులకు బెల్టు, షూస్, టై వంటి వి విద్యార్థులకు అందిస్తున్నారని, మధ్యాహ్నం సన్న బియ్యంతో భోజనం ఏర్పాటు చేస్తున్నారని, డైట్ , కాస్మోటిక్ చార్జీలు డబల్ చేసిన ఘనత రేవంత్ రెడ్డి దేనని, విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో కాకుండా, ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఎంఈఓ రాజేశ్వరరావు సేవలు అమోఘమని ఎన్రోల్మెంట్ ,పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలోని సత్తుపల్లి ముందంజలో ఉన్నదని మెచ్చుకున్నారు. స్వార్థపూరిత రోజుల్లో ఒకరికి సహాయం చేయాలి గాని,ద్రోహం చేయకూడదని, నీవు ఒకరికి సహాయం చేస్తే వాళ్ళు ఇంకొకరికి సహాయం చేస్తారని సూచించారు. అభివృద్ధి విషయాలు ఎవరికి ఎటువంటి ఇబ్బంది అయినా,ఏమి కావాలన్నా ఎల్లప్పుడూ మా తలుపులు తెరిచే ఉంటాయని అభివృద్ధి విషయానికి ముందుంటామని సేవా కార్యక్రమాలకి వెనకాడమని,ఎటువంటి ఇబ్బంది ఉన్న సంప్రదించవచ్చని అన్నారు. భారీ కేక్ కట్ చేసి చిట్టి నాయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని,భగవంతుడు అష్టైశ్వర్యాలు అందజేసి, ముందు,ముందు ఇంకా సేవలు చేయాలని, కీర్తి ప్రతిష్టలు పెంచుకోవాలని అన్నారు. మధుబాబు కూడా మరింత సేవలు చేసి వారసత్వం అడుగుజాడలో నిల్చుని, ఎంతోమందికి గంగారం ప్రాంతానికి నిలువెత్తు నిదర్శనం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు, ఎంపీ ఓ జోష్ణ దేవి, ప్రధానోపాధ్యాయులు శైల కుమారి, జయ రాజు, నాగమణి, పంచాయతీ సెక్రటరీ రవి, సర్పంచ్ కాకర్ల రేవతి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గంగారం గ్రామ కమిటీ అధ్యక్షుడు కావేటి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు,మధుబాబు యూత్ సభ్యులు, చిన్నారులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.